PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 132 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 10 మే 2025

తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు




బార్డర్ లో ఏడుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన బిఎస్ఎఫ్




# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం





**హైదరాబాద్,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని

వివరాలు 2లో



- ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాకిస్థాన్ కోలుకోలేని నష్టం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు

# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు



**న్యూఢిల్లీ,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య

వివరాలు 2లో



# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఖమ్మం,9(పీసీడబ్ల్యూన్యూస్):** ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేక పోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి.. అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని

వివరాలు 2లో

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- మురళీ నాయక్ కుటుంబానికి బాబు పరామర్శ
- దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- తల్లిదండ్రులకు పవన్ కళ్యాణ్ పరామర్శ





**అమరావతి,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే

వివరాలు 2లో



# అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక-వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి

వివరాలు 2లో

# హనుమకొండలో కీర్తి హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



- పిల్లల వైద్యశాల, మహిళలకు ఆరోగ్య సంరక్షణ వైద్య సేవలు : ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ, మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ నయీమ్ నగర్ సెంటర్ నందు కీర్తి హాస్పిటల్ ను గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ 50 పడకల ఆసుపత్రి నవజాతి శిశు పిల్లల అత్యవసర చికిత్స, మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యుత్తమ 24/7 సేవలు అందుబాటులో ఉండాలని మంత్రి కోరారు. అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, హాస్పిటల్‌లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు, మహిళలకు ఆరోగ్యమైన చికిత్స అత్యుత్తమ సేవలు అందించే వైద్యశాలగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ ముక్క దిలీప్ కుమార్, తదితర డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధభూమిలో కన్నుమూసిన
# తెలుగువీరుడు

(మొదటి పేజీ తరువాయి)

దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...

(మొదటి పేజీ తరువాయి)

ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

**హైదరాబాద్,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయను న్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయను న్నట్లు- అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూ ల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హైదరాబాద్,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు- రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నద న్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నా మన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు



- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

**హైదరాబాద్,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

## బార్డర్ లో ఏడుగురు ఉగ్రవాదులను
# మట్టుబెట్టిన బిఎస్ఎఫ్

**జమ్మూ,మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా జిల్లాలో ఏడుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. శుక్రవారం తెల్లవారుజామున సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారీగా ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం భగ్నం చేసింది. జైష్-ఎ-మొహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు అధికారులు వెల్లడించారు. నిన్న రాత్రి 11 గంటల ప్రాంతంలో సాంబా సరిహద్దు సమీపంలో నిఘా గ్రిడ్ ద్వారా అనుమానాస్పద కదలికను బిఎస్ఎఫ్ దళాలు గుర్తించి.. చొరబడేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను అంతమొందించాయి. ఒక రేంజర్స్ పోస్టును కూడా ధ్వంసం చేశాయి.



# సాక్షి ఎడిటర్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన పాత్రికేయులు

**• హనుమకొండ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**హనుమకొండ, మే 9(పీసీడబ్ల్యూ న్యూస్):** సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా దాడులు జరిపి, శోధనలు నిర్వహించిన చర్యలను పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. పత్రికా స్వేచ్ఛను కాలరాసే విధంగా ఏపీ పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఏపీ ప్రభుత్వ తీరుపై ఆయా సంఘాల నాయకులు మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సాక్షి పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ),టీయూడబ్ల్యూజే (143), గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని ఏపీ పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించేలా ఏపీ పోలీసులు వ్యవహరించారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించిన వారు, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు



పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని హితవు పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి గడ్డం రాజిరెడ్డి, ఎడిషన్ బాధ్యులు లింగయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్,టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ, పి. వేణుమాధవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, టీయూడబ్ల్యూజే (143) అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్, నాయకులు వాంకే శ్రీనివాస్, పిన్నా శివకుమార్, అల్లం రాజేష్ వర్మ,సదానందం, సాయిరాం, తిరుపతి, గొట్టే వెంకట్, సంపేట వెంకటేశ్వర్లు, వరప్రసాద్,డెస్క్ జర్నలిస్టులు మహేష్, ఓంకార్, సీనియర్ జర్నలిస్టులు అల్వాల సదాశివుడు, కోలా కృష్ణకుమార్ రెడ్డి, అహమ్మద్ , బత్తిని రాజేందర్, అబ్బు వెంకట్ రెడ్డి,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వివిధ మండలాల రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై, తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**హనుమకొండ, మే 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్, నలుగురు డైరెక్టర్లతో ఎండోమెంట్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన ధర్మకర్తల మండలి సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నపెండ్యాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి 206ఎకరాల భూమి ఉండి కూడా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదని అన్నారు. 206ఎకరాల లక్ష్మి నరసింహ స్వామి వారి భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత నూతన ధర్మకర్తల మండలి సభ్యులదేనని స్పష్టం చేశారు. భూ అక్రమణకు పాల్పడాలని చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అందుకు నా నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. 206 ఎకరాలలో ఎంత భూమి సాగుకు అనుకూలంగా ఉంది తెలుసుకోవడానికి వెంటనే పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి మొత్తం 206 ఎకరాలకు హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంత మంది రైతులు



దేవస్థాన భూమి కౌలు చేస్తున్నారు, ప్రతీ సంవత్సరం కౌలు చెల్లిస్తున్నారా అనే దానిపై ధర్మకర్తల మండలి సభ్యులు, ఎండోమెంట్ అధికారులు పూర్తి సమాచారం సేకరించాలని అన్నారు. రైతులు కౌలు చెల్లించకపోతే వారి కౌలును రద్దు చేసే విధంగా తీర్మానం చేయాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కౌలును పెంచేందుకు కౌలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆలయం గ్రామానికి దూరంగా ఉన్నందున ప్రధాన రహదారి నుండి ఆలయం వరకు రోడ్డు నిర్మాణం తో లైటింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయం దేవస్థానం వద్ద భక్తులు కూర్చునే విధంగా రూ. 10 లక్షలతో మండపం నిర్మాణం చేపడుతానని వెల్లడించారు. దేవస్థానం వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులకు, ధర్మకర్తల మండలి సభ్యులకు సూచించారు. గ్రామస్తులందరూ రాజకీయాలకు అతీతంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి సహకరించాలని కోరారు. చిన్నపెండ్యాల గ్రామం వద్ద జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. అలాగే జాతీయ రహదారి నుండి నాలుగు లైన్ల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు దానికి సైతం త్వరలోనే మంజూరు వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఎండోమెంట్ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై అధికారులు, స్థానిక నేతలతో సమీక్షా సమావేశం

**హనుమకొండ, మే 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ని సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అంశాల వారీగా చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో వ్యర్థల సేకరణ, నిర్వహణ పకడ్బంది చేయాలని అన్నారు. చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోలు, చెత్త కుండీల ఏర్పాటు, డ్రైనేజీ క్లినింగ్, పారిశుధ్య కార్మికుల నియామకం వంటివి వేంటేనే చేపట్టాలని సూచించారు. త్రాగు నీటి సరఫరాకు సంబందించి ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్ లు ఎన్ని అదనంగా ఎన్ని అవసరం ఉన్నాయో వాటికీ సంబందించిన అంచనాలు సిద్ధం చేయాలని, అలాగే అంతర్గత పైప్ లైన్లను వచ్చే 10ఏళ్లకు 50వేల జనాభా అవసరాలకు సరిపడే విధంగా ఉండాలని తెలిపారు. అవసరమైతే ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీటిని వాడుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్ నిర్వహణ ఉండాలని అన్నారు. ప్రతీ కాలనిలో స్ట్రీట్ లైటింగ్, అవసరం ఉన్న చోట పోల్స్ ఏర్పాటు చేయడం, ప్రతీ ఇంటికి మీటర్లు ఏర్పాటు చేయడం, కూడళ్ళలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం, విద్యుత్ అంతరాయం కలగకుండా డీటీఆర్లు, కండక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ



పరిధిలోని ఘనపూర్, శివునిపల్లి, చాగల్ మూడు గ్రామాలలో బీటి రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లకు గ్రామాల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఎక్కడా కూడా వర్షపు నిలవకుండా ఉంచడంతో పాటు మురుగు నీటి కాలువల ఏర్పాటుకు సంబందించి ఔటింగ్ లేవల్స్ చూసి ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అవసరం ఉన్న చోట రోడ్డు విస్తరణ చేపట్టాలని తెలిపారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కాబట్టి పరిపాలన సౌలభ్యానికి అవసరం అయిన భవన సముదయాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు అందుకు కావాల్సిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయం, మీటింగ్ హాల్, టౌన్ హాల్, గెస్ట్ హౌస్ వంటివి నిర్మించుకోవాల్సి ఉందని అన్నారు. పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు సంబందించి తొర్రురు, మహాబూబాబాద్ మార్కెట్లను పరిశీలించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని మూడు గ్రామాలలో స్మశాన వాటికలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ పట్టణంలో అనువైన స్థలాలలో పార్కులు అభివృద్ధి చేయాలని సూచించారు. దేవాదుల రిజర్వాయర్ దగ్గర అద్భుతమైన థిమ్ పార్క్ అభివృద్ధి చేయాలని అన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్లను సుందరికణ చేయాలని, అలాగే ప్రధాన రహదారులను వెడల్పు చేయాలని అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులకు సంబందించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికిపంపాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, మే 0 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు గుండె బోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ పెండెం శ్రీకాంత్ పులుగుజ్జు వెంకన్న మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వృత్తినే తన ఇంటిపేరుగా మార్చుకున్న హోంగార్డ్

**- ఘనంగా సన్మానించిన బీసీ సంఘం**

**రాయికల్ 0 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాయికల్ మండల పోలీస్ స్టేషన్ లో గత 34 సంవత్సరాలుగా నిర్విరమంగా విధులు నిర్వర్తించి వృత్తి నే తన ఇంటి పేరుగా మార్చుకున్న హోంగార్డు రామచంద్రం ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా ఇటిక్యాల గ్రామంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ హోంగార్డు రామచంద్రం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు జీతం లేనందున తన కుటుంబ బరువు బాధ్యతలు ఎక్కువ అవుతున్నందుకు, ప్రతి నెల పింఛన్ ఇవ్వాల్సిందిగా మా బీసీ సంఘాల తరపున ముఖ్యమంత్రిని కోరుకుంటున్నామనీ అన్నారు. బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, కన్వీనర్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## జీడీకే ఓసిపిని తనిఖీ చేసిన సింగరేణి డైరెక్టర్

**గోదావరిఖని:మే 0 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామగుండం1 జీడీకే ఓసిపి 5 ని శుక్రవారం సింగరేణి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ ఎల్ వి సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖి చేశారు. క్వారీ కి వెళ్లి, కోల్, ఓవర్ బర్డన్ పని స్థలాలు, తనిఖీ, చేసి రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను సమీక్షించి తగు సూచనలు చేసారు. ఈ తనిఖీలో అర్జీ1 జిఎం లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, ఎస్ఓఎం అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోనుగోటి శ్రీనివాస్, సర్వేయర్ దిటి చంద్రమౌళి తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న సబ్ ఇంజనీర్ హరిప్రసాద్

**కోరుట్ల మే 0 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజుభాయ్ వెల్లుల్ల గ్రామం అను మహిళకు అత్య వస రంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అ ని డాక్టర్ చెప్పడంతో అరుదుగా దొరికే రక్తం కాబట్టి పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్,రక్తదాతల అనుసం ధాన కర్త ఉదయ్ కుమార్‌ని సంప్రదించగా మనేగూడెం లోని కరెం టు డిపార్ట్మెంట్‌లో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎక్కల్ దేవి హరిప్రసాద్‌కి ఫోన్ చేసి సమా చారం తెలుపగ హరిప్రసాద్ వెంటనే స్పందించి మెట్ పల్లి పట్టణంలో ని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వ డం జరిగింది. అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరం అని హరి ప్రసాద్ కి సమాచారం తెలుపగ త ను కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం అని ఫోన్ చెయ్యగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. స్వాంత ఇంటి వాళ్ళకే ఏ మి చెయ్యని ఈరోజుల్లో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తం అవసరం అ ని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పం దించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేసిన హ రిప్రసాద్ ని బ్లడ్ బ్యాంక్ డా?? రాజ నీకర్ రెడ్డి ,ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిట బుల్ ట్రస్ట్ – సుర్గి శ్రీనివాస్, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్,కరెంట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు,పేషెంట్ బంధువులు స్నేహి తులు అభినందించారు.



## అక్రమ పార్కింగ్ తొలగించిన గంగాధర ఎస్‌హెచ్‌ఓ స్వాతి, సెక్రటరీ సులోచన





**గంగాధర, మే 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఈరోజు గ్రామపంచాయతీ సెక్రెటరీ సులోచన తో మరియు గ్రామపంచాయతీ అధికారులతో కలిసి మధురానగర్ క్రాస్ రోడ్ లో అక్రమ పార్కింగ్ కూరగాయలు అమ్మడం షాపులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని ఆక్సిడెంట్లు అవుతున్నాయని గ్రామపంచాయతీ పరిధిలోని మధురానగర్ క్రాసరోడ్డు బార్డర్ కు ముగ్గు పోపించడం జరిగింది. రోడ్డుకు వెలుపల ఉన్న వాటిని బార్డర్ లోపలికి జరిపించడం జరిగింది. గంగాధర ఎస్ హెచ్ ఓ స్వాతి మరియు సెక్రెటరీ సులోచన మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి



**జమ్మికుంట,మే09(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి శుక్రవారం రోజున మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పుల్యాల ఓదెమ్మ మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటున్నారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు,పాతకాల అరుణ్ రాచపల్లి రవితేజ.

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**రామడుగు, మే 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర వాల్ పోస్టర్ల న ఈరోజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 22 వ తేదీ న జరిగే హిందూ ఏక్తా యాత్రలో హిందూ బంధువులు అందరూ పాల్గొని హిందువుల ఐక్యత ను చాటి చెప్పాలని కోరారు.ప్రతి ఒక్క హిందూ,పార్టీ లతో,కులలతో సంబంధం లేకుండా హిందూ బంధువులందరు సంఘటితం అయ్యి స్వచ్ఛందంగా వేలాది సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరినగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పీఠాధిపతులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు తెలిపారు.ప్రతి ఒక్క హిందూ హాజరు అయి ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,మండల ఉపాధ్యక్షులు అంబటి నర్సింగరావు, కళ్లెం శివ,కారుపాకల అంజిబాబు,బద్ధం లక్ష్మారెడ్డి,జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్,జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,మండల obc మోర్చా అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారి,మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,మండల కార్యదర్శి సిరిమల్ల మదన్ మోహన్, బూత్ కమిటీ అధ్యక్షులు రాగం కనకయ్య,ఉత్తేమ్ కనుకరాజ్,వేముల శ్రీనివాస్, నాగి లచ్చయ్య,మంద రాజశేఖర్,కత్తి సాయి,వడ్లూరి రాజేందర్లు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలి

### ● ఎమ్మెల్యే మురళీనాయక్‌కు టియుడబ్ల్యూజే(ఐజేయు) వినతి...



**మహబూబాబాద్ జిల్లా మే 09 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు అందజేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కోరారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ.. సందర్భంగా సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని, వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇంకా సుమారుగా ఎనభైమంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ప్రస్తుతం మహబూబాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నారని, వారందరికీ ఇంటిస్థలాలు ఇప్పించాలని, ప్రజాప్రభుత్వంలో పాత్రికేయులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో జర్నలిస్ట్ లు కూడా వారి, వారి నివాస గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తులు చేసుకున్నారని, ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలకు సూచన చేసి అర్హులైన జర్నలిస్ట్ లందరికీ మొదటి జాబితాలోనే ఇండ్లు వచ్చే విధంగా సహకరించాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) విజ్ఞప్తి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ సానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళు కోసం దరఖాస్తు చేసుకుని, అర్హత కలిగి ఉంటే ఖచ్చితంగా ప్రదమప్రాదాన్యత జర్నలిస్ట్ లకు ఇస్తానని మాట ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల అంశాన్ని కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తానని, జాబితాపై చర్చించి, జిల్లా అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## మంచినీటి బావి పనులకు భూమిపూజ...



**తిమ్మాపూర్,మే09(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో నూతనంగా చేపడుతున్న మంచి నీటి బావి నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణికుంటలోని ఎల్లమ్మ గుడి ప్రాంతంలో చేపడుతున్న మంచినీటి బావి తవ్వకం వల్ల ప్రజల మంచినీటి అవసరాలు తీరుతాయన్నారు. ప్రజలకు ఉపయోగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, ఎలుక రాజు,కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొండల్ రావు బోయిని దివాకర్, బొంగోని రాజు, కృష్ణబాబు, హసన్, పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు బస్టాండ్‌లో బాంబు స్క్వాడ్, శునకంతో తనిఖీలు నిర్వహించిన పోలీస్ స్పెషల్ బృందం




**తొర్రూరు ప్రతినిధి, మే 9(పిసిడబ్ల్యూ న్యూస్):** పాహిల్గంలో భారతీయులను టెర్రరిస్టులు కాల్చి చంపిన సంఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ ను అంతం చేసేందుకు తీసుకున్న చర్య హర్షించదగినదని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిసారి ఇండియాను దెబ్బతీసేందుకు పాకిస్తాన్ ఎప్పుడు కుట్రలు పన్నుతూనే ఉన్నదని వారి కుట్రలను తిప్పికొట్టేందుకే పాకిస్తాన్ పై ఇండియా యుద్ధం ప్రకటించింది అని అన్నారు. అక్కడ జరుగుతున్న యుద్ధంలో భాగంగా పలు పట్టణాలలో, రైల్వే స్టేషన్, దేవాలయాలు, బస్టాండ్ ప్రాంతాలు జనం రద్దీగా ఉండే ప్రదేశాలలో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా సరే ఏదైనా సంఘటనకు పాల్పడే అవకాశాలు ఉంటాయని స్పెషల్ పోలీస్ బృందాలు అన్ని ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని టి జీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రత్యేక పోలీసు బృందాలు అధునాతనమైన పరికరాలతో వారు తీసుకువచ్చిన శునకం బస్టాండులో ప్రయాణించే ప్రయాణికుల వద్ద గల బ్యాగులను గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రత్యేక బృందం వెంట తొర్రూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన ట్రైని ఎస్సై అశోక్ తోపాటు స్థానిక పోలీసు బృందం ఈ తనిఖీలలో పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతోనే సమాజాన్ని మరింత భద్రత

### ● ప్రధాన రహదారులు గ్రామీణ మార్గాలలో ప్రత్యేక వాహన తనిఖీలు ● బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో నిఘా: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా, మే 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ వ్యాప్తంగాగా నెలకొన్న యుద్ధ వాతావరణ మరియు సరిహద్దు జిల్లాలో మావోయిస్టుల అలజడులా నేపథ్యంలో నిఘా మరింతగా బలపరిచేందుకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు (వెహికల్ చెకింగ్) నిర్వహించడం జరిగింది.సాయంత్రం, రాత్రి వేళల్లో సడెన్ చెకింగ్స్ (సర్ ప్రైజ్ చెక్స్) నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి విచారణ చేయడం జరుగుతుంది.బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో నిఘా చర్యలను ముమ్మరం చేయడం జరిగింది.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచబడింది.గ్రామ స్థాయిలో పోలీస్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది.**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సూచనలు:** ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, సంచయాలు లేదా కార్యకలాపాలు కనిపించిన పక్షంలో వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు. మీ సహకారం వల్లే మేము సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలము అని తెలిపారు.

## మడిమె తిప్పం.. మాట తప్పం... తొర్రూరు పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### ● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి,మే 9(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది మన మునిసిపాలిటీ. అభివృద్ధి పనుల్లో అందరికన్నా ముందుంటాం, అధునాతనంగా పనులు చేసి చూపిస్తాం. ఇచ్చిన మాట తప్పేది లేదు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ మున్సిపాలిటీ కి రూ. 9.46 కోట్ల నిధుల మంజూరు చేసాం.తొర్రురు పట్టణ మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా, ఇచ్చిన మాటకు కట్టుబడి, నిధులు మంజూరు సాధించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మడిమతిప్ప మాట తప్పం అంటున్నారుపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండు నెలల వ్యవధిలో తొర్రూరు పట్టణానికి రూ. 10 కోట్లకు సమానం గల నిధులను సాధించి చూపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఎన్నికల తరువాత తక్కువ వ్యవధిలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.2025 మార్చి 20న ఎమ్మెల్యే తొర్రూరు పట్టణంలోని పలు వార్డుల్లో, వీధి వీధిపర్యటించారు.. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలపై సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించారు. వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ హామీకి అనుగుణంగా, ఎమ్మెల్యే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కలిశారు. హైదరాబాద్‌లో పలుమార్లువారిని కలుసుకుని, తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. వారి నిరంతర ప్రయత్నాలతో రూ. 9 కోట్లు 46 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ, ఏ పనినైనా ఇలాగే సాధిస్తా, తొర్రూరు పట్టణ అభివృద్ధి నా ప్రాధాన్యత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా లక్ష్యం, తక్కువ కాలంలోనే ఈ నిధులు రావడం సంతోషకరం, పనులన్నీ త్వరితగతిన ప్రారంభమవుతాయి, అని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే తక్షణ స్పందన, కృషిని అభినందించారు. అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులు...

### ● టీయూడబ్ల్యూజే వినతిపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ.

**హైదరాబాద్,మే09(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను జారీ చేసేందుకు సత్వర చర్యలు చేపడతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనస్థితిలో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డులను అందించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ శుక్రవారం నాడు మంత్రిని కోరారు. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



# జర్నలిస్టుల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య

**● ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్టులు ● సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ యూనియన్‌లు**







**ఖమ్మం, మే 9 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** జర్నలిస్ట్‌ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్ట్‌లను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్‌లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు. **జర్నలిజంపై ముప్పేటదాడి..**టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు, ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు. **మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు..**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్‌లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. **సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. ధనుంజయ్‌రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్ట్‌లను బెదిరించాలి.. వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్ట్‌లపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, బాధ్యులు గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీఎస్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# యుద్ధంలో భారత్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు...

**● వీరమరణం పొందిన భారత జవాన్లకు నివాళి ● ఆలయ అభివద్ధికి పాటుపడతా: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**







**మానకొండూర్,మే09(పీసీడబ్ల్యూ న్యూస్):** దయాది దేశం పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో అంతిమ విజయం భారత్ దేనని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. మానకొమానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి శుక్రవారం గట్టుదుద్దెనపల్లి దేవాలయంలో గోపురం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన యుద్ధంలో భారత్ విజయం సాధించాలని కోరుతూ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత్ విజయాన్ని దేశ ప్రజలంతా కాంక్షించాలని,భారత్ విజయం సాధించాలని అందరూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని ఆయన కోరారు. అంతేకాకుండా పాక్ తో జరుగుతున్న పోరులో వీర మరణం పొందిన బారత సైనికులకు నివాళులర్పిస్తూ పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులతో కలిసి ఆయన మౌనం పాటించారు. ఆలయ అభివృద్ధికి పాటుపడతా,ఎంతో ప్రసిద్ధిగాంచిన గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే చెప్పారు. మంచి జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు నిత్యం ఇక్కడికి వస్తుంటారని. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని దేవాలయంలో సౌకర్యాలు మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా తనవంతు కృషి చేస్తానన్నారు. అంతకు ముందుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆలయ పూజారులు బసవయ్య, రాజేష్, ధర్మకర్తలు శంకర్ లింగం, గోపాల్ రావు, ప్రభాకర్ రెడ్డి, బాకారపు సమ్మయ్య, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజ అనంతరం ఆయనకు ఆశీర్వచనాలతోపాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్,శంకరపట్నం మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి,గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనుకం కుమార్, పెంచాల రాజయ్య, ఆకుల నర్సింగరావు, కనక రాజేశం, ఆకుల బాపురావు, నీరటి మొగిలి, కనకం ఎల్లయ్య, బీరం మల్లేశం, కండె లస్మయ్య, వాల అంజిత్ రావు, బక్కారెడ్డి,నాగిశెట్టి రాజయ్య, మడుపు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...

**● త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు ● టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ**



**హైదరాబాద్,మే09(పీసీడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తు చేసుకోండి



**గద్వాల్ మే 09(పీసీడబ్ల్యూ న్యూస్):**లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు మీసేవ కేంద్రాల్లో ఈనెల 17 వరకు దరఖాస్తు చేసుకోవాలని గద్వాల కలెక్టర్ సంతోష్ గురువారం పేర్కొన్నారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ గణితశాస్త్రం ఒక అంశంగా ఉండి కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటీఐ నుంచి డిప్లొమా సివిల్, బిటెక్ సివిల్ ఇతర తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. వివరాలకు 9849081489 నంబర్ను సంప్రదించాలన్నారు.

## ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావాలని పూజలు



**మల్దకల్ మే09(పీసీడబ్ల్యూ న్యూస్):**మల్దకల్ మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్రవా దంపై భారత్ జరుపుతున్న ధర్మయుద్ధంలో భారత సేన విజయవంతం కావాలని ఆలయ ఛైర్మన్ ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి స్వామిని వేడుకున్నారు. విపత్కర సమయంలో భారత సైన్యానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



**జోగులాంబ మే09(పీసీడబ్ల్యూ న్యూస్):**గద్వాల వచ్చేనెల 14 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైనవీ ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఠాణాలు కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరచి క్రిమినల్ కేసుల రాజి విషయమై వారిలో అవగాహన కలిగించాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని రక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు సమయం వృధా కాకుండా రాజీద్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వి.హెచ్ పూజిత, ఏ.పి.పి సంజన, డీఎస్పీ మొగులయ్య, సి.ఐ లు, స్టేషన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడిన మృతిరాలు

**రాయికల్ మే09(పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టణానికి చెందిన మామిడి రాజు భాయి(85) గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని, ఈనెల 5వ తేదీన కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇంటిలో నుండి వెళ్లి తిరిగి రాకపోగా మృతురాలి మనవడు మామిడి సంజీవ్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మృతురాలి బంధువులు ఆమె గురించి వెతుకుతుండగా పట్టణ శివారులోని ఓ వ్యవసాయ బావిలో పడి చనిపోయి ఉండటంతో బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సి.హెచ్ సుధీర్ రావు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



# తొర్రూరు ట్యాంక్ బండ్ నిర్మాణం ముడునాళ్ల ముచ్చటగానే మిగులుతుందా?

- అవునంటున్నారు కొందరు పరిశీలకులు?.
- అధికారుల నిర్లక్ష్యం, గుత్తేదారు ఉత్సాహం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందంటున్నారు స్థానికులు?.
- స్థానిక ఎమ్మెల్యే పనులను పర్యవేక్షించాలి కోరుతున్నారు పట్టణవాసులు?.







**తొర్రూర్ ప్రతినిధి, మే 9(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో గల పెద్ద చెరువు పై ట్యాంకుబండ్ గా ఏర్పాటు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయాంలో ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడమే కాకుండా పనులు చేపట్టిన గుత్తేదారు మధ్యలోనే పనులను నిలిపివేశారని స్థానికులు అన్నారు. ఆ సమయంలో మంజూరైన ఐదున్నర కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని పనులు పూర్తిగా కాకుండా అసంతృప్తిగా మిగిలిపోయాయి. తెలంగాణలో శాసనసభ ఎన్నికల సమయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై హనుమాన్ల యశస్విని రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి పాలకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే తొర్రూరు పట్టణ వాసుల కోరిక మేరకు పెద్ద చెరువు పై ట్యాంక్ బండ్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగానే తోరూర్ పెద్ద చెరువు కట్టపై ట్యాంక్ బండ్ నిర్మాణం హైదరాబాద్ కన్నా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని గత వారం రోజుల క్రితం 8 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్థానిక గుత్తే దారకు పనులను అప్పగించారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన విధంగా నాసిరకం పనులు చేపడుతున్నారని కొందరు పరిశీలకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. నిర్మాణం పనులలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనబడుతుందని దీనికి తోడుగా నాణ్యమైన మొరాన్ని పోయాల్సి ఉండగా చెరువులోనే తవ్వకాలు ప్రారంభించి నాణ్యత లేని మట్టిని చెరువుగట్టుకు తరలించడం ఏమిటని ఇందులో అధికారుల వాటా ఏమైనా ఉన్నదా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు?.ట్యాంక్ బండ్ కు మంజూరైన 8 కోట్ల రూపాయలతో పాటు మరో 2 కోట్లతో కట్ట పొడవున నిర్మాణం ఏర్పాటు చేసి దానితోపాటు వంతెన నిర్మాణం కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు చేపట్టిన నిర్మాణాన్ని బట్టి చూస్తే 8 కోట్ల రూపాయలు ఒక ఆనకట్టకు మాత్రమే అయిపోయేలా ఉన్నాయని మరి మిగిలిన పనులకు ఎన్ని కోట్లు పెట్టిస్తారని చేపట్టిన పనులను ఒకసారి ఎమ్మెల్యే పర్యవేక్షించాలని స్థానికలు కోరుతున్నారు?. ఇలాంటి నిర్మాణం చేపడితే భారీ వర్షాలకు మట్టి కుంగిపోయి మరమ్మత్తుల కొరకు మరికొన్ని కోట్ల రూపాయలు లెక్కించాల్సిందేనా?.

# చేపల కోసం తెలంగాణలోని చెరువులన్నీ లూటీ కావాల్సిందేనా?.

**తొర్రూరు ప్రతినిధి, మే 9(పీసీ డబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలకు ఎంతో మంచి పేరు ఉన్నది. కానీ వారికి తెలియకుండా వారి పేరు చెప్పుకొని చేపల కొరకు నీటిని తోడేస్తున్నారు. గత 15 రోజుల క్రితం తొర్రూరు మండలంలోని ఫతేపూర్ గ్రామంలో మోటార్ల సహాయంతో నీరుని తోడేసి చేపలను పట్టుకున్న విషయాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం శూన్యంగానే మారింది. ఇక్కడ కాకపోతే మరో చోట అన్నట్లు అదే గ్రామంలో మరో చెరువులో నీటిని తోడైసేందుకు మోటార్లతో సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామస్తులు ఎంత మొత్తుకున్నా ఫలితం శూన్యంగానే మారిందని స్థానికులు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. యాదవులు వారి మేకలు గొర్రెలను మేతకు తీసుకువెళ్లే సమయంలో నీరు తాగించేందుకు వీలు లేకుండా నీటిని వృధా చేయటంపై ఆ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇదే కాకుండా తొర్రూరు మండలంలోని గుర్తురు రామసముద్రం చెరువులోని నీటిని కూడా గుర్తుతెలియని కొందరు తూముల ద్వారా నీటిని వృధా చేస్తూ పంట పొలాలకు వదిలేస్తున్న దృశ్యాన్ని మీరే చూడండి. ఇలా అయితే చేపల కోసం చెరువులన్నీ లూటీ కావాల్సిందే అని పరిశీలకులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి విషయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వీటిని అరికట్టకపోతే వర్షాలు పడే వరకు భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోయి గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కొందరు పేర్కొంటున్నారు?.



# ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం, ధ్యానం కొనుగోలు కేంద్రాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం..

- ఇందిరమ్మ ఇండ్ల పనుల లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశం..!!



**జోగులాంబ మే 9(పీసీ డబ్ల్యూ న్యూస్):** గద్వాల ఇందిరమ్మ ఇండ్ల పనుల లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శుక్రవారం అధికారులను ఆదేశించారు. ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం, ధ్యానం కొనుగోలు కేంద్రాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మంజూరైన ఇండ్ల నిర్మాణ పనుల్లో గ్రౌండింగ్, బేస్మెంట్ , మార్క్ అవుట్, రీ వెరిఫికేషన్ తదితర అంశాలను అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి,అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని,పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.నిరుపేద అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు.అర్హుల ఎంపిక సమయంలో ఆధార్,ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలతో పాటు అన్ని అర్హత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. దరఖాస్తులను డౌన్లోడ్ చేసి, కార్పొరేషన్, బ్యాంకుల వారీగా వర్గీకరించి సంబంధిత బ్యాంకులకు పంపించాలని ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.బ్యాంక్ అధికారులు వాటిని పరిశీలించి అర్హత నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపిఎంఎస్ లో వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన రైతుల ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించలని సూచించారు.గన్నీ బ్యాగులు కొరత ఉండకుండా చూడాలని అధికారులను సూచించారు.గాలి దుమ్ము,అకాల వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పౌరసరఫరాల అధికారులు కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల డి.యం విమల, హౌసింగ్ పీ.డి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండ స్వామిజాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు



**కోరుట్ల 9(పిసిడబ్ల్యూ న్యూస్):**మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రా మంలో ని పురాతనకొండ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తున్నారు ఏడు రోజులపాటు ని ర్వహించనున్న ఈ జాతర రెండవ రోజు అయిన శుక్రవారం రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జు వ్వడి కృష్ణారావు మరో కాంగ్రెస్ నా యకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి స్వామి అమ్మవార్లకు ప్ర త్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రె డ్డి ,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, న్యాయవా ది సురభి అశోక్ ,ఇల్లేందుల రాజు, స్థానినాయకులు పిడుగు తిరుపతి రెడ్డి,బుర్ర మహేందర్ తదితరులు ఉన్నారు

## మజ్జిగ పంపిణి చేసిన కూన గోవర్ధన్



**కోరుట్ల మే 9(పిసిడబ్ల్యూ న్యూస్):**మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులకు, హమాలీ కూలీలకు మజ్జిగ పంపిణి చేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. వారితో పాటు కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర జా యింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్య క్షులు ఖుతుబ్ పాషా,ఇబ్ర హీంపట్నం మండల యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు న ల్లూరి సాగర్, నియోజకవర్గ యూత్ కాం గ్రెస్ సెక్ర టరీ అమ్ముల పవన్,కోట దుర్గ రాజ్,కల్లెడ గంగాధర్,మామిడి రాజ శేఖ ర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేం దర్, బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్, మ జ్జు,కోరే రాజు,సమీర్ సర్కార్ తది తరులు ఉన్నారు.

## సామాజిక సేవ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మహా ముత్తారం,మే 9(పిసిడబ్ల్యూ న్యూస్):** మహాముత్తారం మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన జాడి సడవలి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ తో అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని యామనపల్లి సామాజిక సేవ యూత్ సభ్యులు పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. అతనికి మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. నేతకాని పల్లెకు చెందిన జాడి సడవలి అనే రైతు దాదాపు నాలుగు ఎకరాల వ్యవసాయం చేస్తుంటాడు. అతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు కలరు. వారిది రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి నిరుపేద కుటుంబం, వారి కుటుంబం బాధలో ఉందని స్థానిక యువకులు తాటిపెల్లి రాజబాబు, గుంపుల వెంకటేష్ సామాజిక యూత్ సభ్యులకు సమాచారం అందించారు. యూత్ సభ్యులు వెంటనే వారి ఇంటికి వెళ్లి మానవత్వంతో సామాజిక సేవ యూత్ సభ్యులు ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణస్వామి, రఘు, తరుణ్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి:మే 9(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలోపాల్గొన్న ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎడెల్లి విఘ్నేష్ పాల్గొన్నారు.






# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

**● ఐపిఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన బిసిసిఐ**

**న్యూఢిల్లీ,మే9:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేమో చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.

# క్రికెట్ స్టేడియంపై భారత్ డ్రోన్ దాడి..

**● దెబ్బకు పాక్ లీగ్ మ్యాచ్‌లు తరలింపు**

భారత్, పాకిస్థాన్ మధ్య ఏర్పడిన యుద్ధంతో క్రికెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. భారత్‌లో జరుగుతున్న ఐపీఎల్‌తోపాటు పాకిస్థాన్‌లో జరుగుతున్న పీఎస్ఎల్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. భారత్ చేస్తున్న దాడులతో పాకిస్థాన్ గజగజ వణుకుతుండగా.. క్రికెటర్లకు కూడా అదే పరిస్థితి ఎదురైంది. భారత్ చేస్తున్న దాడుల్లో పాక్‌లోని ప్రముఖ స్టేడియంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఆ స్టేడియంపై భారతదేశం ప్రయోగించిన డ్రోన్ పడడంతో క్రికెటర్లు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకున్నారు. భారత్ దెబ్బకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెంటనే మ్యాచ్‌లన్నింటిని ఇతర నగరానికి తరలించింది. ఆ వార్త వివరాలు ఇలా ఉన్నాయి.

పాకిస్థాన్‌లో ఉన్న స్టేడియాల్లో రావల్పిండి ప్రధానమైనది. అక్కడ పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ లీగ్ మ్యాచ్‌ల్లో భాగంగా రావల్పిండి స్టేడియంలో కూడా మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇదే స్టేడియంలో గురువారం పెషవర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ భారత్‌తో నెలకొన్న యుద్ధ వాతావరణంతో ఈ స్టేడియంలో మ్యాచ్‌పై సందిగ్ధం ఏర్పడింది. ఇదే క్రమంలో ఆ స్టేడియంపై భారతదేశం డ్రోన్‌ను ప్రయోగించింది. దీంతో జరగాల్సిన ఆ మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. భారత్ చేసిన దాడిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దిగ్భ్రాంతికి గురయ్యింది. క్రీడాకారుల క్షేమం దృష్ట్యా పీఎస్ఎల్ మ్యాచ్‌లన్నింటిని రావల్పిండి నుంచి కరాచీకి తరలించారు. జరగాల్సిన 10 మ్యాచ్‌లు అక్కడకు తరలించారని తెలుస్తోంది. భారతదేశంలో కూడా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉంది. సరిహద్దు ప్రాంతాల్లో భీకర వాతావరణం ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ మ్యాచ్‌లపై సందిగ్ధం నెలకొంది. మే 11వ తేదీన ఐపీఎల్‌లో భాగంగా జరగాల్సిన ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ ధర్మశాలలో కాకుండా అహ్మదాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ధర్మశాలలో తీవ్ర ఆంక్షలు అమల్లో ఉన్నాయి. గగనతలం మూసివేయడంతో అక్కడకు క్రికెటర్లు వెళ్లలేని పరిస్థితి. అంతేకాకుండా పాక్ నుంచి దాడులు జరిగే అవకాశం ఉండడంతో ఆ మ్యాచ్‌ను అహ్మద్‌బాద్‌కు పంపించారు. అయితే ఇప్పటికే ధర్మశాలలో క్రికెటర్లు ఉండడంతో గురువారం పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది.

# ఇన్‌స్టాగ్రామ్‌లో భారత సైన్యానికి మద్దతుగా కోహ్లీ పోస్ట్



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇండియన్ ఆర్మీ గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, దాడి ప్రతిదాడుల మధ్య కోహ్లీ ఈ పోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. "ఈ క్లిష్ట సమయాల్లో మన దేశాన్ని తీవ్రంగా రక్షించినందుకు మన సాయుధ దళాలకు మేం సంఘీభావం తెలియజేస్తున్నాం. వారికి నా సెల్యూట్. మన వీరుల అచంచల ధైర్యసాహసాలకు, మన గొప్ప దేశం కోసం వారు, వారి కుటుంబాలు చేసే త్యాగాలకు హృదయపూర్వక కృతజ్ఞతకు మేం ఎప్పటికీ రుణపడి ఉంటాం. జై హింద్" అంటూ కోహ్లీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టాడు. అంతకంటే ముందు రోహిత్ శర్మ సైతం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇలా భారత క్రికెటర్లు మన దేశ సైనికులకు నైతిక మద్దతు ఇవ్వడం వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంచుతుందని నెటిజన్లు అంటున్నారు.ఇకపోతే ఐపీఎల్ 2025ను బీసీసీఐ వారం రోజుల పాటు వాయిదా వేసింది. అయితే వారం తర్వాత అయినా మ్యాచ్‌లు తిరిగి ప్రారంభిస్తారా అనే విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఒక వేళ భారత్, పాక్ మధ్య ఈ యుద్ధ వాతావరణం తగ్గుముఖం పడితే మ్యాచ్‌లు తిరిగి నిర్వహించే ఛాన్స్ ఉంది. ఒక వేళ అలా జరగకపోతే.. తిగిరి ఆగస్టులో మిగిలిన ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించే ఆలోచనలో బీసీసీఐ ఉంది. ప్రస్తుతం ఐపీఎల్ 18వ సీజన్‌లో 12 లీగ్ మ్యాచ్‌లు, నాలుగు ప్లేఆఫ్ మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. సీజన్ చివరిలో %ఖూా% మ్యాచ్‌లు షెడ్యూల్ చేసిన వేదికలు ధర్మశాల, అహ్మదాబాద్, జైపూర్ సరిహద్దుకు దగ్గరగా ఉన్నాయి. దీంతో ఐపీఎల్‌ను ప్రస్తుతానికి నిలిపివేయడమే మంచిదని బీసీసీఐ భావించింది.అయితే.. ఆగస్టులో తిరిగి మ్యాచ్‌లు నిర్వహించాలని బీసీసీఐ సూచన ప్రాయంగా అనుకున్నప్పటికీ.. దానికి ఇంకా మూడు నెలలకు పైగా సమయం మిగిలి ఉన్నందున, మ్యాచ్‌ల షెడ్యూల్, వేదికలను తరువాత పరిశీలించనున్నారు. ఆ తర్వాత ఆగస్టు-సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. కానీ పెరుగుతున్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లాతో సిరీస్, ఆసియా కప్ రెండు రద్దు అయ్యే అవకాశం ఉంది. దీంతో ఆ టైమ్‌లో ఐపీఎల్‌లోని మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది. ఆ మ్యాచ్‌లను కూడా దక్షిణాది రాష్ట్రాల్లో చెన్నై, హైదరాబాద్, తిరువనంతపురం, బెంగళూరు వేదికల్లోనే మిగిలిన మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది.

# రోహిత్ రిటైర్మెంట్‌పై మౌనం వీడిన బీసీసీఐ!




టెస్ట్ క్రికెట్ నుండి రోహిత్ శర్మ ఆకస్మిక పదవీ విరమణపై బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. జూన్ 20న ఇంగ్లాండ్‌లో ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు రోహిత్ తన రిటైర్మెంట్ ప్రకటించగా, ఇది పూర్తిగా అతని వ్యక్తిగత నిర్ణయమేనని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. బోర్డు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటగాళ్లు తమ భవిష్యత్‌ను నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. రోహిత్ టెస్ట్ కెరీర్‌గురించి మాట్లాడుతూనే శుక్లా, అతని సహకారం అపారమైనదని కొనియాడారు. వన్డేలు ఇంకా కొనసాగించనున్న రోహిత్, భారత క్రికెట్‌కు తన అనుభవాన్ని అందించగలడని ఆశాభావం వ్యక్తం చేశారు.రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌లో మిశ్రమ ఫలితాలు సాధించాడు. 67 టెస్టుల్లో అతను కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినా, అవి స్థిరంగా కొనసాగలేకపోయాయి. ముంబై దేశీ క్రికెట్‌లో అద్భుత శతకాలు సాధించిన రోహిత్, అంతర్జాతీయంగా 2007లో అరంగేట్రం చేసినా టెస్ట్ కెప్టెన్‌గా 2013లో మాత్రమే అవకాశం లభించింది. ఆ తర్వాత కూడా టెస్ట్ ఫార్మాట్‌లో తన స్థానం నెమ్మదిగా స్థిరపరిచాడు. దేశీయ మైదానాల్లో రోహిత్ అసాధారణ ఆటతీరు కనబర్చినా, విదేశాల్లో అస్థిరత అతని కెరీర్‌ను వెంటాడింది. విశ్వవ్యాప్తంగా ఉన్న అభిమానులను తన అస్థిర ఆటతీరుతో నిరాశపరిచిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. కానీ, అతని సాంకేతిక నైపుణ్యం, శాంతమైన మనస్తత్వం, 'హిట్‌మ్యాన్'గా గెలుచుకున్న గౌరవం అతనిని చరిత్రలో ఒక ప్రత్యేక స్థానంలో నిలబెడతాయి.రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యత ఎవరు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారింది. జస్ప్రీత్ బుమ్రా, కెఎల్ రాహుల్, శుభ్మాన్ గిల్ వంటి ఆటగాళ్లు కెప్టెన్సీ రేసులో ఉన్నారని తెలుస్తున్నా, ఇది పూర్తిగా సెలక్షన్ కమిటీ పరిధిలోనిదేనని శుక్లా స్పష్టం చేశారు. ఊహాగానాలకు ఆస్కారం లేదని ఆయన సూచించారు. రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌తో భారత క్రికెట్‌కు అందించిన సేవలు, అతని ఆటలోని మేధస్సు, నాయకత్వ నైపుణ్యం సుదీర్ఘకాలం పాటు అభిమానుల మదిలో నిలిచిపోతాయి. అతను చూసిన ఎత్తులు, తట్టుకున్న దిగువలు, ఇవన్నీ కలిపి ఒక ఆత్మవిశ్వాసమైన ఆటగాడి పూర్తి చిత్రం తయారవుతుంది.

# అరుణ్ జైట్లీ స్టేడియానికి బాంబు బెదిరింపులు

భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్కు శుక్రవారం ఉదయం అరుణ్ జైట్లీ స్టేడియాన్ని బాంబులు పెట్టి పేల్చివేస్తామని బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. దేశ రాజధానిలోని ఈ స్టేడియం ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి ఇది హెూంగ్రౌండ్. ఐపీఎల్ టోర్నమెంట్‌ను ఒక వారం పాటు నిలిపివేయడానికి ముందు ఉన్న షెడ్యూల్ ప్రకారం.. మే 11న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ 2025 మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది.డీడీసీఏ ఉన్నతాధికారి ఒకరు దీనిని ధ్రువీకరించారు. దీని గురించి ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించామని ఆయన చెప్పారు. ఉదయం బెదిరింపు మెయిల్ రావడంతో ఢిల్లీ పోలీసులను సంప్రదించామని.. వారు స్టేడియాన్ని తనిఖీ చేశారని కూడా వెల్లడించారు. భారత్ అంతటా పాకిస్థాన్ కు విధేయులైన స్లీపర్ సెల్స్ ఉన్నాయని.. ఆపరేషన్ సిందూర్ కోసం వాటి యాక్టివేట్ చేస్తామని బెదిరింపు ఈ-మెయిల్‌లో ఉంది.ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ తీసుకున్న సైనిక చర్య తర్వాత జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ బీసీసీఐ శుక్రవారం అధికారికంగా ఐపీఎల్‌ను వారం పాటు నిలిపివేసింది. ధర్మశాలలో జరిగిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు వైమానిక దాడి అంతరాయం కలిగించిన ఒక రోజు తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. ఐపీఎల్ ఇప్పుడు ఒక వారం పాటు వాయిదా పడింది. పరిస్థితిని బట్టి ఐపీఎల్ కొత్త షెడ్యూల్ ప్రకటించబడుతుంది. సరిహద్దులో ఉద్రిక్తత ఒక వారం కంటే ఎక్కువ కాలం కొనసాగితే.. జూన్ మొదటి వారంలో టీమిండియా ఇంగ్లాండ్ లో పర్యటించాల్సి ఉన్నందున బీసీసీఐ దానిని చాలా కాలం పాటు వాయిదా వేయాల్సి ఉంటుంది. ఆ పరిస్థితి ఏర్పడితే బోర్డు దృష్టి ఆగస్టు-సెప్టెంబర్ విండోపై ఉంటుంది.



# ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయకండి..!

**● భారత్-పాక్ దాడులపై రోహిత్ శర్మ**

భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్ని విషయం తెలిసిందే. ఒక రకంగా రెండు దేశాల మధ్య అనధికారిక యుద్ధం మొదలైందని నిపుణులు అంటున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడికి యత్నించింది. కానీ, వాటిని భారత్ తిప్పికొట్టింది. ఆ తర్వాత భారత్ పాక్‌పై దాడి చేసినట్లు ఇప్పటి వరకు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. వాటిలో 90 శాతం ఫేక్ వీడియోలు, ఏఐ జనరేటెడ్ వీడియోలు అంటూ కొంతమంది ఫ్యాక్ట్ చేసి నిరూపిస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఫేక్ వీడియోలతో పాటు, పాకిస్థాన్ దాడులను తిప్పికొడుతూ, పాక్‌పై దాడి చేస్తున్న సాయుధ దళాల గురించి కూడా రోహిత్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గడిచే ప్రతి క్షణం, తీసుకునే ప్రతి నిర్ణయంతో నేను మన భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నావికాదళం పట్ల చాలా గర్వంగా ఉన్నాను. మన యోధులు మన దేశ గౌరవానికి అండగా నిలుస్తున్నారు. ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండటం, నకిలీ వార్తలను వ్యాప్తి చేయకుండా లేదా నమ్మకుండా ఉండటం ముఖ్యం. అందరూ సురక్షితంగా ఉండండి!" అంటూ ట్వీట్ చేశాడు.

# భారత సైన్యం నుంచి ధోనీకి పిలుపు!

**● రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ**



పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి సాయం అందించాలంటూ ప్రాదేశిక సైన్యానికి పిలుపు అందింది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ చేసింది. ప్రాదేశిక సైన్యం సేవలను ఉపయోగించుకునేందుకు భారత సైనిక అధ్యక్షుడికి పూర్తి అధికారం ఉందని చెప్పింది. సైన్యానికి అనుబంధంగా ఉంటూ ప్రాదేశిక సైన్యం చేయూత అందించనుంది.గతంలో కూడా సైన్యానికి ప్రాదేశిక సైనిక వర్గం సేవలు అందించింది. ఇప్పుడు కూడా సేవలు అందించబోతుంది. ఆపరేషన్ పరాక్రమ్, కార్గిల్ యుద్ధ సమయంలోనూ ప్రాదేశిక సైన్యం.. భారత సైనిక దళానికి సేవలు అందించింది. ఈ ప్రాదేశిక సైన్యంలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ హెూదాలో టీమిండియా మాజీ కెప్టెన్‌లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్ ఉండగా.. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్ కూడా ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హెూదాలో కొనసాగుతున్నారు. ప్రాదేశిక సైన్యం అనేది స్వచ్ఛంద పౌరులతో కూడిన సైనిక సంస్థ, వీరు దేశానికి అవసరమైనప్పుడు సేవ చేయడానికి శిక్షణ పొందుతారు.మహేంద్ర సింగ్ ధోనీకి 2011లో భారత ప్రాదేశిక సైన్యం గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదాను ప్రదానం చేసింది. ఇది క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా దక్కింది. ధోనీ పారాట్రూపర్ శిక్షణ కూడా తీసుకున్నాడు. ఆ ట్రైనింగ్‌లో అర్హత కూడా సాధించాడు. 2019 వన్డే ప్రపంచకప్ పరాజయం అనంతరం.. ధోనీ తన బెటాలియన్‌తో కలిసి కాశ్మీర్ లోయలో దాదాపు 15 రోజుల పాటు పెట్రోలింగ్, గార్డ్, పోస్ట్ డ్యూటీ వంటి విధుల్లో పాల్గొన్నాడు. ఇది అతని అభ్యర్థన మేరకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ అనుమతి ఇచ్చింది.ప్రాదేశిక సైన్యంలో ధోనీ గౌరవ హెూదాలో ఉన్నందున, అవసరమైతే అతన్ని కూడా విధులకు పిలిచే అవకాశం ఉంది. కానీ ప్రత్యేకంగా ధోనీకి భారత సైన్యం నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. ధోనీ తరహాలోనే క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా కపిల్ దేవ్‌కు కూడా భారత ప్రాదేశిక సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదా దక్కింది. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్.. ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హెూదా కలిగి ఉన్నారు. ఆయన గౌరవ హెూదాలో కాకుండా.. సాధారణ అధికారిగా ఇందులో చేరారు. ఇందుకు కావాల్సిన శిక్షణను ఆయన పూర్తి చేశారు. ఈ కఠిన సమయంలో భారత్ ఆర్మీకి ఈ ముగ్గురు ప్రముఖులు అండగా నిలవవచ్చు.



# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

**• శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు**

తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే



తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.



# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

**• థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు**

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ - మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# మావారికి నేను హీరోయిన్ అని తెలీదు

**• అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్**

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రఫోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను



హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్య పోయాడు' అంటూ చెప్పుకోచ్చింది అమలాపాల్.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే - టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్స్ట్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.



# సరదా..సరదాగా సాగిన ట్రియాంగిల్ లవ్ యూవీ..సింగిల్



శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ -ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి. దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి. ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే -ట్రైయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పెలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు- ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది. ముందుగా చెప్పి నట్లు- చెప్పుకోవడానికి పెద్ద కథ లేకపోయినా.. సిని మా చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉంటాం. ఎలాం టి అంచనాలు లేకుండా.. కొత్తదనం ఆశించకుండా సినిమాకు వెళితే మాత్రం కచ్చితంగా నచ్చుతుంది.